




నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

బుధవారం 25 జూన్ 2025 పేజీలు 10


## రైతునేస్తం ప్రత్యక్ష కార్యక్రమాన్ని వీక్షించిన కలెక్టర్ నారాయణరెడ్డి



రైతునేస్తం ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న కలెక్టర్

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 24): రైతు భరోసా విజయోత్సవ సంబరాల ప్రత్యక్ష ప్రసార కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి వీక్షించారు.మంగళవారం మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో కందుకూరు రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు నేస్త కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 2025 సంవత్సరం వానాకాల పంటకు సంబంధించి జిల్లాలో 237069 మంది రైతులకు గాను 237.28 కోట్లు రైతుల బ్యాంక్ ఖాతాలలో జమ చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి నర్సింహ రావు, ఉద్యానవన శాఖ అధికారి సురేష్, ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి, ఎంపీడీవో సరిత,స్థానిక రైతులు,ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సందేశాన్ని వీక్షించిన అధికారులు, రైతులు




వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 24): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రైతు భరోసా విజయోత్సవాలలో భాగంగా రాష్ట్రంలోని 1031 రైతు వేదికల ద్వారా వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో రైతు పండుగను ఉద్దేశించి రాష్ట్ర మంత్రులతో కలిసి ఇందిరమ్మ రైతు భరోసా, రైతుల రుణమాఫీపై రైతులతో సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అధికారతో కలిసి సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రైతులకు స్ప్రింకర్లను అందజేశారు. వికారాబాద్ జిల్లా మోమిన్ పెట్ మండల కేంద్రములోని రైతు వేదికలో శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ పాల్గొని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మండల తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో విజయలక్ష్మి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఆర్థిక శాఖ మంత్రి బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ల సందేశాన్ని వీక్షించారు.



### ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి

## ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం



### శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్

మోమిన్‌పేట్, మేజర్‌న్యూస్ (జూన్ 24): జిల్లాను పారిశ్రామిక, పర్యాటక రంగాలను అభివృద్ధి చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే తన లక్ష్యమని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. మంగళవారం మోమిన్ పేట్ మండలంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శవాసన సభ సభాపతి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా 70 లక్షల వ్యయంతో పిడబ్ల్యుడి రోడ్డు నుండి బాల్ రెడ్డి గూడ వరకు బి.టి రోడ్డుకు శంకుస్థాపన, 60 లక్షలతో బాల్ రెడ్డి గూడాలో చేపట్టిన అంతర్గత రోడ్లకు ప్రారంభోత్సవం, 67 లక్షల వ్యయంతో పిడబ్ల్యుడి నుండి ఎంకేపల్లి వరకు చేపట్టే బి.టి రోడ్డు పనులకు శంకుస్థాపన, మోమినిపేట్ మండల కేంద్రంలో 80 లక్షల వ్యయంతో నిర్మించిన డిసిసిబి భవనం ప్రారంభం, కేసారం లో 3.06 కోట్ల వ్యయంతో చేపట్టే 33/11 కె.వి. విద్యుత్ సబ్ స్టేషన్ కు సభాపతి ప్రారంభోత్సవం గావించారు. మిగతా 3లో

## రైతు సంక్షేమమే మా ధ్యేయం

- సీఎం రేవంత్ రెడ్డి
- 9 రోజుల్లో 9 వేల కోట్ల 'రైతు భరోసా' నిధులు జమ
- మేడ్చల్ జిల్లా వ్యాప్తంగా 8 రైతు వేదికలపై కార్యక్రమాలు
- మూడు చింతలపల్లిలో కలెక్టర్ మను చౌదరి హాజరు





మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 24):రాష్ట్రంలో రైతులను మక్కు వతో ఆదుకునే ఏకైక పార్టీ కాంగ్రెస్ నేఅని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో జరిగిన కార్య క్రమంలో ఆయన ప్రసం గించారు. వ్యవసాయాన్ని ప్రథమ ప్రాధాన్యంగా పరిగణించే ప్రభుత్వం తమ దేనని, దేశ చరిత్రలో తొలి సారిగా కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని గుర్తు చేశారు. మిగతా 3లో

## చేవెళ్ల మున్సిపల్ కమిషనర్‌గా వెంకటేశం



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 24) : చేవెళ్ల మున్సిపల్ నూతన కమిషనర్‌గా ఎస్. వెంకటేశం మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఇది వరకు కొంపల్లి పురపాలిక మేనేజర్‌గా పనిచేసిన ఆయన పదోన్నతిపై చేవెళ్ల కమిషనర్‌గా వచ్చారు. బాధ్యతలు చేపట్టిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కొత్తగా ఏర్పాటైన చేవెళ్ల పురపాలిక అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కాగా ఇది వరకు చేవెళ్ల కమిషనర్‌గా పనిచేసిన పూర్ణచందర్‌ను ప్రభుత్వం మున్సిపల్ కమిషనరేట్‌కు బదిలీ చేసింది.

# మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా సంబరాలు...

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతూ ఆయన చిత్రపటానికి పాలాభిషేకం
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే.... పామేన బీమ్ భరత్







మొయినాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 24 ) ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్రంలోని ప్రతి వర్గానికి న్యాయం చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఎన్నికల సమయంలో రైతులకు ఎకరానికి 12,000 చొప్పున రైతు భరోసా అందిస్తామని హామీ ఇచ్చిన నేపథ్యంలో గత వారం రోజుల నుండి రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చెందుతుందని చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జ్ పామేనా బీమ్ భరత్ న్నారు గత వారం రోజులుగా రైతుల ఖాతాలో రైతు భరోసా డబ్బులు జమ చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా సంబరాలు చేయాలని టిపిసిసి పిలుపుమేరకు మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మానేయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కలిసి రైతు భరోసా సంబరాలు చేశారు

ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చేవెళ్ల అసెంబ్లీ కాంగ్రెస్ ఇంచార్జి పామేనా భీమ్ భరత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తూ రాష్ట్రంలోని ప్రజల ఆధార అభిమానాలు పొందుతుంది అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా.. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా నిధులు విడుదల చేసి,ఇప్పటి వరకు 1 కోటి 49 లక్షల 39 వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నరు ఈ కార్యక్రమంలో అధికార ప్రతినిధి గౌరీ సతీష్ పీసీసీ సభ్యులు షాబాద్ దర్శన్ పిఎస్సిఎస్సి చేర్మెన్ చంద్రారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనయ్య ఉపాధ్యక్షులు మర్రి రవీందర్ రెడ్డి దారెడ్డి కృష్ణ రెడ్డి మాజీ ఎంపీటీసీలు గణేష్ గౌడ్ ఎంపీటీసీ కేబుల్ రాజు యాదయ్య మాజీ సర్పంచ్ లు ఎం ఎస్ రత్నం అప్పారెడ్డిగూడ కరణ్ కుమార్ రాములు డైరెక్టర్ బాలకృష్ణ రెడ్డి పిఎస్సిఎస్సీ డైరెక్టర్ రాఘవేందర్ రెడ్డి తొల్కట్ట జంగయ్య ఫిషార్మెన్ మండల ప్రసిడెంట్ బిక్షపతి మండల మైనార్టీ అధ్యక్షుడు రియాజ్ ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ కురువ రాములు భాస్కర్ హరిందర్ గణేష్ ఈరని రాజు మైసని రవిమందడి రాఘవరెడ్డి సూరంగల్ వెంకటరెడ్డి గోవిందు నిరంజన్ రెడ్డి సందీప్ చిల్కూర్ రాజు జొన్నాడ రాజు చంద్రారెడ్డి వీరన్న నర్సింగ్ రావు మీనాజ్ రాజేష్ సురేష్ వినోద్ సూరంగల్ మహేందర్ రెడ్డి నాగిరెడ్డి గూడ విజయ్ విక్రమ్ రెడ్డి రియాజ్ ప్రభాకర్ రెనట్ల రాజు బకారం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం వీడియో కాన్ఫరెన్స్ తిలకించిన అధికారులు, ప్రజాప్రతినిధులు



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 24) ః రైతులకు రైతుభరోసా పథకం కింద ఖరీఫ్ సాగుకు పెట్టుబడి సాయం అందించిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి రైతులతో ముఖాముఖీ కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా చేవెళ్ల రైతువేధికలో ఆర్డీవో చంద్రకళ, ఏడీఏ సురేష్‌బాబు, తహసీల్దార్ కృష్ణయ్య, మండల వ్యవసాయాధికారి శంకర్‌లాల్, ప్రజాప్రతినిధులు వీడియో కాన్ఫరెన్స్‌ను తిలకించారు. ఖరీఫ్ సాగుకు రైతుల ఖాతాలో డబ్బులు జామ చేయడం జరిగిందని ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలంగాణ పోల్యూష్యన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, చేవెళ్ల,ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్‌కమిటీ డైరెక్టర్ పాండుయాదవ్, సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, పడాల ప్రభాకర్, రవీందర్‌రెడ్డి, రవీందర్, రైతులు తదితరులు ఉన్నారు.

# ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

★సీనియర్ నాయకులు ఆదర్ల మహేందర్ ★సార్లరావులపల్లిలో నూతన కమిటీ



కందుకూరు,మేజర్‌న్యూస్ ( జూన్ 24): జూలై 7న ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఆదర్ల మహేందర్ పిలుపునిచ్చారు. కందుకూరు మండలం సార్లరావులపల్లిలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీని మండల అధ్యక్షులు మల్లెపల్లి కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా ఆదర్ల ప్రవీణ్, ఉపాధ్యక్షులు ఆదర్ల జగదీష్, కడ్తాల వంశీ, ప్రధాన కార్యదర్శులు కడ్తాల నరేష్, కడ్తాల ప్రభాకర్, కోశాధికారి ఆదర్ల నందు లను ఎన్నుకున్నారు.గ్రామశాఖ సభ్యులు ఆదర్ల రవీందర్, కడ్తాల సుధాకర్, బాబు, ఆదర్ల శ్రీను, కడ్తాల లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రవేట్ పాఠశాలపై చర్యలు ఎక్కడ...?

**టీ.ఎస్.ఎస్.ఓ రాష్ట్ర అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్**



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 24) : శంషాబాద్ మండల కేంద్రంలో 50 ప్రైవేటు స్కూలు చట్టవిరుద్ధంగా స్కూల్లో ముందర ఇష్టం వచ్చినట్లు టెక్నో టాలెంట్ గ్రామర్ పెట్టుకుని మధ్యతరగతి కుటుంబాల మంచి లక్షల రూపాయలు వసూలు చేస్తూ చట్ట విరుద్ధంగా బుక్స్ డ్రస్సులు అమ్ముతూ ఎమ్మార్పీ రేట్లు కన్నా అధికంగా వసూలు చేస్తూ ఏ అధికారి మమ్మల్ని ఏమి చేయడు అనే దిక్కారంతో ఉన్నటువంటి ప్రవేటు స్కూల్ ల పైన చట్టపరమైన చర్యలు తీసుకొని, చట్ట విరుద్ధంగా నడుస్తున్న స్కూల్లను వెంటనే సీజ్ చేయాలని... శంషాబాద్ మండల ఎంఈఓకి టీఎస్ ఎస్ ఎస్ ఓ అధ్యక్షులు మీసాల లక్ష్మీనివాస్ వినతి పత్రం సమర్పించారు. ప్రైవేటు పాఠశాలలపై చర్యలు లేని పక్షంలో విద్యార్థి సంఘం చట్టపరంగా ముందుకి వెళ్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి మానాజిపేట్ రమేష్ గౌడ్, పాలమూరు జిల్లా అధ్యక్షుడు యాదగిరి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు డ్రగ్స్ , మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి : ఎస్సై పద్మ




శంకరపల్లి మేజర్ న్యూస్ (జూన్ 24) విద్యార్థులు డ్రగ్స్క మరియు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మోకిలా ఎస్సై పద్మ అన్నారు. శంకర్పల్లి మండలంలోని కొండకల్ ఉన్నత పాఠశాలలో యాంటీ డ్రగ్స్ డే సందర్భంగా మంగళవారం రోజున విద్యార్థులకు డ్రగ్స్ మరియు మత్తు పదార్థాలు వినియోగించడం ద్వారా జరిగే నష్టాల గురించి వ్యాస రచన పోటీలను మోకిలా పోలీసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై పద్మ మాట్లాడుతూ డ్రగ్స్ మరియు మత్తు పదార్థం వినియోగించడం ద్వారా ఆరోగ్యంతో పాటు మనిషి జీవితం కూడా నాశనం అవుతుందని అన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి వారి చదువులపై దృష్టి పెడితే ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని అన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగి తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల కలలను నెరవేర్చాలని తెలిపారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీవనజ్యోతి, ఉపాధ్యాయులు రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు శ్రీచైతన్య పాఠశాలలో అంతులేని ఫీజుల దోపిడి

- ఇష్టాను సారంగా అడ్మిషన్ ఫీజు వసూలు
- తడిసి మోపడవుతున్న రకరకాల రుసుములు
- విద్యాశాఖ చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్దు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 24): ప్రైవేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడికి అంతులేకుండా పోయింది. ప్లేస్కూల్, కాన్వెట్, టెక్నో, ఇంటర్ నేషనల్ పేర్లతో విద్యను వ్యాపారంగా మార్చుకుని డబ్బులు సంపాదిస్తున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు సిద్దు ఆరోపించారు. కందుకూరు శ్రీచైతన్య పాఠశాలలో ఫీజుల వసూలు అంతులేకుండా పోయిందని, ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ విద్యార్థుల తల్లింద్రులను మోసం చేస్తున్నారని, నర్సరీ, ఎల్‌కేజీ, యేకేజీ, విద్యార్థులకు వేల వసూలు చేస్తున్నారని అన్నారు.పుస్తకాలు, కరికులం,పెయింట్స్, బ్యాగ్‌ల పేరుతో దండిగా డబ్బులు వసూలు చేస్తున్నారని విద్యాశాఖ చైతన్య స్కూల్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి
# ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యం



**మొదటిపేజీ తరువాయి...** ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో సభాపతి ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ...రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో వికారాబాద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కావలసిన నిధులను మంజూరు చేస్తున్న అన్నారు.గత పదేళ్ళలో వికారాబాద్ నియోజకవర్గం లోని రోడ్లు దారుణంగా అయ్యాయని, రోడ్లు బాగాలేక కొన్ని గ్రామాల పిల్లగాళ్ళకు పిల్లనిచ్చే పరిస్థితి లేదని నేను అసెంబ్లీలో చెప్పాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. పదేళ్ళలో రోడ్లు బాగాలేక మీరందరూ ఎంత ఇబ్బందులు పడ్డారో నాకు తెలుసని అందుకే మన ప్రభుత్వం వచ్చాక మొదట రోడ్లను బాగు చేయిస్తున్నానని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు 600 కోట్ల రూపాయలను రోడ్ల కోసం మంజూరు అయ్యాయని, గల్లి గల్లీకి ప్రతి గ్రామంలో 60 లక్షల నుండి కోటి రూపాయలతో సిసి రోడ్లను వేయి ఇస్తున్నట్లు ఆయన తెలిపారు. ఊర్లకు వచ్చే తారు రోడ్లను కూడా అధిక నిధులను కేటాయిస్తూ పనులు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఓల్టేజి విద్యుత్తు సమస్యలు లేకుండా అవసరమైన నూతన సబ్ స్టేషన్లు ఏర్పాటు చేయిస్తున్నాని తద్వారా వ్యవసాయ విద్యుత్తు మోటార్లతో పాటుగా, గృహ, పారిశ్రామిక అవసరాల కు ఇబ్బందులు ఉండవని సభాపతి ఈ సందర్భంగా తెలిపారు. నియోజకవర్గంలో పెద్ద ఎత్తున ఉన్న భూములలో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నానని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుతో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంటాయని ఆయన అన్నారు. మోమిన్ పేట మండలం ఎన్కతల లో 862 ఎకరాలలో ఏర్పాటు చేసిన పారిశ్రామిక పార్క్ లో 45 కోట్ల రూపాయలతో రోడ్లను వేయటం ప్రారంభించాహమని దీని ద్వారా రాబోయే రెండు సంవత్సరాలలో 5,000 పెట్టుబడులు మరియు 25 వేల మందికి ఉపాది లభిస్తుందని స్పీకర్ తెలిపారు. అనంతగిరి కొండను వెయ్యి కోట్లతో పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి మెగా సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుందని ఈ ప్రాజెక్టు ద్వారా రెండు నుండి మూడు వేల మందికి ఉద్యోగాలు లభించడంతో పాటుగా స్థానికులకు ఉపాధి కలుగుతుందని తెలిపారు.మీ అందరి సహకారంతో వచ్చిన ఏడాదిన్నర లోనే ఇన్ని మంచి సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేయగలిగామని ఇంకా మీ ఆశీస్సులతో వచ్చే మూడున్నర ఏళ్ళలో వికారాబాద్ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో బ్రహ్మాండంగా అభివృద్ధి చేస్తానని మీకు మాట ఇస్తున్నానని ఆయన అన్నారు.గతంలో వ్యవసాయ పెట్టుబడుల కోసం, విత్తనాలు, ఎరువుల కోసం వడ్డీ వ్యాపారుల దగ్గరకు వెళ్ళేవారుని సహకార బ్యాంకులు ఏర్పాటు అయ్యాక ఆ పరిస్థితి మారిందని తెలిపారు.సహకార బ్యాంకు యజమానులు రైతులే, చైర్మన్లు రైతుల ప్రతినిధులు మాత్రమేన ని స్వలాభం చూసుకోకుండా, సేవాభావంతో పనిచేసే బ్యాంకులు, సొసైటీలలో అద్భుతమైన ఫలితాలు వస్తాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

గత ప్రభుత్వం చేసిన 8 లక్షల 20 వేల కోట్ల అప్పులకు మిత్తీలు, అసలు వాయిదాలు కట్టడానికే రాష్ట్ర బడ్జెట్లో సగం పోతుందని దీన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమర్ధుడు, గత ముఖ్యమంత్రి చేసిన అప్పులను తీర్చడంతో పాటుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను మీకోసం అమలు చేస్తున్నారని ఆయన తెలిపారు. ఇంతకు ముందు మహాలక్ష్మి పథకం ద్వారా మా అక్కా చెల్లెల్లు ఆర్టీసీ బస్సులలో ఉచితంగా




ప్రయాణం చేస్తున్నారని ఆయన అన్నారు. 200 యూనిట్ల లోపు విద్యుత్తు వాడుకునే పేదల కుటుంబాలకు కరంటు బిల్లులు లేవు.

రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని ఐదు లక్షల నుంచి 10 లక్షల పెంచామని, 500 రూపాయలకే సబ్సిడీ గ్యాస్ సిలిండర్‌ను అందిస్తున్నట్లు అయిన తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన విదంగా వానాకాలం పంటల సాగుకు రైతు భరోసా డబ్బులు తొమ్మిది రోజులలో తొమ్మిది వేల కోట్లు రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ కోత్తకుర్వ సత్తయ్య, జనరల్ మేనేజర్ ప్రభికర్ రెడ్డి, డిసిసిబి డైరెక్టర్లు కిషన్ నాయక్, అంజి రెడ్డి, మొగులయ్య, పిఎసిఎస్ చైర్మన్లు విష్ణువర్ధన్ రెడ్డి, రామచంద్రారెడ్డి, ప్రవీణ్ రెడ్డి, బ్యాంకు మేనేజర్ నారాయణ రెడ్డి, ఆర్టిఏ సభ్యులు జాఫర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సదానందం, పంచాయతీ రాజ్ ఇఇ ఉమేష్ కుమార్, డీఇఇ మాధవరెడ్డి, ఎంపీడీవో విజయలక్ష్మి, తహసిల్దార్ రవీందర్, స్థానిక నాయకులు, అధికారులు పాల్గొన్నారు.



# రైతు సంక్షేమమే మా ధ్యేయం

*మొదటిపేజీ తరువాయి...*
"వ్యవసాయం అంటే కాంగ్రెస్... రైతు సంక్షేమం అంటే మన ప్రభుత్వ విధానం," అని పేర్కొన్న సీఎం... గతంలో కేంద్రంలో కాంగ్రెస్ పాలనలో ఉచిత కరెంట్, మద్దతు ధర, హరిత విప్లవం, రుణాలపై నిబంధనలు వంటి చారిత్రక చర్యలు తీసుకున్నట్లు వివరించారు.

**తొమ్మిది రోజుల్లో 70 లక్షల మందికి లబ్ధి**

ఇందిరమ్మ రాజ్యాన్ని తలపించేలా – దేశవ్యాప్తంగా 70 లక్షల మంది రైతులకు భరోసా నిధులు అందించడం గర్వకారణంగా పేర్కొన్నారు. దేశాన్ని 21వ శతాబ్దంలోకి తీసుకెళ్లాలని కలలుగన్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఆశయాలను కార్యరూపంలోకి తేవడమే తమ లక్ష్యమన్నారు.

తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడు నెలల వ్యవధిలో రూ.21,000 కోట్ల రైతు రుణాలు మాఫీ చేసిన దృష్టాంతాన్ని గుర్తు చేశారు. అలాగే భూమిలేని రైతు కూలీలకు సంవత్సరానికి రూ.12,000 చొప్పున నేరుగా ఖాతాలోకి జమ చేస్తూ మరింత సంక్షేమాన్ని అందిస్తున్నామని వివరించారు.

**రైతు నేస్తం కార్యక్రమానికి విశేష స్పందన**

మేడ్చల్–మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా 8 రైతు వేదికలపై 'రైతు నేస్తం' కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమాలు శామీర్‌పేట్, సింగాయిపల్లి, కీసర, యాద్గార్‌పల్లి, ప్రతాపసింగారం, ఘట్‌కేసర్, మేడ్చల్, మూడుచింతలపల్లి మండలాల్లో నిర్వహించారు.

మూడుచింతలపల్లి మండల రైతు వేదికలో జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి ప్రత్యేక అతిథిగా పాల్గొని రైతులను అభినందించారు.

**హామీ నెరవేర్చిన రోజు**

ఈనెల 16న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 'రైతు భరోసా' నిధుల పంపిణీని ప్రకటించిన ప్రభుత్వం, జూన్ 24న అదే హామీని నిలబెట్టుకుని రైతుల పండుగలా కార్యక్రమాలను నిర్వహించింది. రైతులకు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పిస్తూ, భరోసా, నష్టపరిహారం, ఆధునిక పరికరాల పంపిణీతో పాటు డ్రిప్, స్ప్రింక్లర్ పథకాలను కూడా అమలు చేస్తున్నట్లు సీఎం తెలిపారు.

"రైతుల పండుగకు కారణమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి," అని ప్రజలకు సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో... మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోమ్మలపల్లి నర్సింహులు యాదవ్, మేడ్చల్ గ్రాంథలయ ఛైర్మన్ బోంగునూరి శ్రీనివాస్ రెడ్డి,జిల్లా వ్యవసాయ అధికారిణి కె.చంద్ర కళ,వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, ముడుచింతలపల్లి మాజీ వైస్ ఎంపిపి మంద శ్రీనివాస్ రెడ్డి, బండి జగన్నాథం, అఖిలేష్ రెడ్డి, కీసరి నర్సింహులు, తిరుపతి రెడ్డి, తాండూరు నర్సింహులు,నారాయణ పూర్ గుర్రం బస్వరెడ్డి ,దామోదర్ రెడ్డి, అత్లేలి లక్ష్మయ్య, పట్ట బాల్ నర్సింహులు, రత్నాల మహేష్, జేర్రిపోతుల నర్సింహులు, కీసరి భానుచందర్, తుంకి వెంకటేష్,రాజేంద్రప్రసాద్, ప్రవీణ్ యాదవ్ మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి మల్లేష్, బ్రహ్మ రెడ్డి, వంశీ, పాండు, ముత్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### తాండూరులో మళ్ళీ అక్రమ నిర్మాణాల

# కూల్చి వేతలు షురూ...

- మధ్యలో బ్రేక్.. మళ్ళీ స్టాట్
- హర్షం వ్యక్తం చేస్తున్న జనం



**తాండూరు మేజర్ న్యూస్ :(జూన్ 24)** తాండూరు పట్టణంలోని ప్రధాన రోడ్లలో అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన వాటిని కూల్చి వేయడానికి మున్సిపల్ అధికారులు మళ్ళీ శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగానే మంగళవారం నాడు అక్రమంగా నిర్మాణం జరిగిన వాటిని కూల్చి వేశారు. తాండూరు టౌన్ లోని ఇందిరా చౌక్ నుండి చించొల్లి రోడ్ మార్గంలో ఉన్న వాటిని తొలగిస్తున్నారు. అక్కడక్కడా కొందరు వ్యతిరేకిస్తున్న కూల్చి వెతలు మాత్రం ముందుకు సాగుతున్నాయి, కొన్ని వరాల క్రితం కూల్చి వెతలు జోరుగా సాగి మధ్యలో బ్రేక్ పడింది. కూల్చి వెతలు చేయవద్దు అని కొందరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డిని ఆశ్రహించారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కూడా అన్నీ కోణాల్లో ఆలోశించి మెజారిటీ ప్రజల అభిప్రాయం మేరకు, నిబంధనల మేరకు నడుచుకోవాలి అని పేర్కొనడంతో అధికారులు మళ్ళీ ముందుకు వచ్చి అక్రమ నిర్మాణాలకు కళ్ళేం వేస్తున్నారు. అక్కడక్కడ పోలీస్‌ల రక్షణతో జేసీబీ యంత్రాలతో కూల్చి వెతలు సాగిస్తున్నారు. ఏది ఏమైనా రోడ్లు మాత్రం వెడల్పుగా మారుతున్నాయి అని పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# ఇందూరు పాఠశాలకు టేబుల్ పంపిణి చేసిన పూర్వ విద్యార్థులు




పెద్దేముల్ మండల ఇందూరు ఉన్నత పాఠశాలకు
టేబుల్ పంపిణి చేసిన పూర్వ విద్యార్థులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 24):**
పెద్దేముల్ మండల ఇందూరు ఉన్నత పాఠశాలకు మంగళవారం 1999-2000 సంవత్సరంకు చెందిన (బ్యాచ్) పూర్వ విద్యార్థులు ఆఫీస్ టేబుల్ బహుకరించినట్లు పెద్దేముల్ మండల విద్యాధికారి నర్సింగ్‌రావు ఓ ప్రకటనలో తెలిపారు. దాని విలువ సుమారు రూ.6800లు ఉంటుందని తెలియచేశారు. పూర్వ విద్యార్థులు పాఠశాలను గుర్తించడం ఎంతో సంతోషంగా ఉందని పలువురు ఉపాధ్యాయులు తెలియచేశారు.మారు మూల ప్రాంతాలల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ విద్యార్థులు చేసిన సేవలు ఎన్నడు మరువలేమన్నారు. దీంతో వారిని పలువురు ఉపాధాయులు వారిని అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నర్సింగ్‌రావు, పూర్వ విద్యార్థులు లక్ష్మా రెడ్డి, స్వప్న, సుకుమార్, కృష్ణ, సత్తార్, శ్రీకాంత్, ప్రశాంత్, పార్వ తమ్మతో పాటు ,పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్రాయి బోనాల వేడుకలు



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 23):
కుల్కచర్ల మండల పరిధిలోని పీరంపల్లిలో బొడ్రాయి బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మంగళవారం గ్రామంలో బొడ్రాయి విగ్రహం వద్ద పూజలు చేశారు. అనంతరం మహిళలు బోనాలతో గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాల నిర్వహించి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.

# రైతుభరోసా సంబురాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు

▶▶ వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మాడ్గుల, ఇర్విన్, కొల్కులపల్లి రైతువేదికల్లో వీ.సి ద్వారా రైతుభరోసా సంబురాలు

▶▶ పాల్గొన్న కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, రైతులు, మాజీ ప్రజాప్రతినిధులు







మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 24): ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రైతుభరోసా పథకం ద్వారా 9వేల కోట్ల రూపాయల నిధులను అర్హులైన రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు మాడ్గుల మాజీ ఎంపిటిసి కొత్త పాండుగౌడ్, కలకొండ మాజీ సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లి అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, పలువురు కాంగ్రెస్ మాజీ ప్రజాప్రతినిధులు అన్నారు. వ్యవసాయరంగానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 9రోజుల్లోనే రైతుభరోసా ద్వారా కోటి 49 లక్షల 39వేల 111 ఎకరాల సాగు భూములకు రైతుభరోసా నిధులు విడుదల చేయడం జరిగిందని వారు వివరించారు. ఈమేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల వ్యవసాయశాఖ అధికారిణి అరుణకుమారి ఆధ్వర్యంలో మాడ్గుల, కొల్కులపల్లి, ఇర్విన్ రైతువేదికల్లో మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతుభరోసా సంబురాలు నిర్వహించారు. మాడ్గులలో నిర్వహించిన కార్యక్రమానికి మాడ్గుల మాజీ ఎంపిపి అన్నెపాక జంగయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్, ఆర్కపల్లి మాజీ సర్పంచ్ ఏర్పుల జంగయ్య, కలకొండ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు గౌర్రె రవీందర్‌రెడ్డి, మాడ్గుల మాజీ ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, వివిధ గ్రామాల వ్యవసాయ విస్తరణాధికారులు, కాంగ్రెస్ నాయకులు, రైతులు హాజరుకాగా ఇర్విన్‌లో నిర్వహించిన కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ కల్వకుర్తి అసెంబ్లి అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొడ్డు యాదయ్య, పగడాల కొండయ్య, బొడ్డు శంకర్, సలీం గ్రామ రైతులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మాట్లాడుతూ గత ప్రభుత్వం సాగులో లేని భూములు, వెంచర్లు, రహదారులకు సైతం రైతుబంధు ద్వారా ఎకరాకు యేటా 10వేల రూపాయలు చెల్లించి ప్రభుత్వ నిధులను దుర్వినీయోగం చేయగా నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సాగులో ఉన్న భూములన్నింటికి ఎకరాకు యేటా 12వేల రూపాయలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. వానాకాలం పంటల సాగు ఆరంభసమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతుభరోసా నిధుల విడుదల చేయడంతో అన్నదాతల కుటుంబాల్లో ఆనందం చోటుచేసుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు. రాబోవు రోజుల్లో రైతుల అభ్యున్నతికి, వ్యవసాయరంగ బలోపేతానికి కాంగ్రెస్ ప్రభుత్వం మరిన్ని పథకాలు అమలుచేయనున్నట్లు వారు ధీమా వ్యక్తం చేశారు. ఆయా రైతువేదికల్లో నిర్వహించిన సంబురాల్లో ఏఇఓలు రాజేష్‌నాయక్, జ్యోత్స్న, మాడ్గుల, కలకొండ, ఇర్విన్ ఏఇఓలు, రైతులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యం : ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూన్ 24):ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మంగళవారం కందుకూరు మండలం కొత్తగూడ గ్రామ అభివృద్ధికి నిధులు కేటాంచాలని మహేశ్వరం మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆధ్వర్యంలోసామ ప్రకాష్‌రెడ్డి, నియోజకవర్గం కార్యదర్శి సామ మహేందర్‌రెడ్డి, మండల సోషల్ మీడియా కన్వీనర్ బొక్క దీక్షత్‌రెడ్డిలు జిల్లాల్ గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యలయలలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి కొత్తగూడ గ్రామంతో పాటు, మండల కేంద్రంలో దినాదినాభివృద్ధి చెందుతుతున్న నూతన కాలనీలలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందించినట్లు ప్రకాష్ రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా సబితారెడ్డి మాట్లాడుతూ...సాధ్యమైనంత వరకు నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కారానికి ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. మండల కేంద్రానికి కొత్తగూడ గ్రామ పంచాయతీ పరిధిలోని కాలనీల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# పాపిరెడ్డిగూడలో లైబ్రరీ స్లాబ్ నిర్మాణ పనులు ప్రారంభం



కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 24): కేశంపేట మండల పాపిరెడ్డిగూడలో నూతనంగా నిర్మిస్తున్న లైబ్రేరీ భవనం స్లాబ్ నిర్మాణ పనులను మంగళవారం మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించి ప్రారంభించారు. ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్ సహాకారంతో లైబ్రేరీ నిర్మాణాన్ని పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజి సర్పంచ్ శివయ్య, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాణి, నాయకులు శ్రావణ్‌రెడ్డి, కృష్ణారెడ్డి, శంకరయ్య, శ్రీను, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# అధికారంలో ఉన్నప్పుడు లబ్ధిపొంది - ఇప్పుడు విమర్శలా

## సబితాఇంద్రారెడ్డితోనే అభివృద్ధి సాధ్యం : బీఆర్ఎస్ నాయకులు రాఘవేందర్‌రెడ్డి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్24): మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డి అధికారంలో ఉన్నప్పుడు లబ్ధిపొంది ఇప్పుడు విమర్శలా అని బీఆర్ఎస్ నాయకులు మర్యాద రాఘవేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని మాన్సాన్ పల్లి చౌరస్తాలో బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు రాజునాయక్ ఆధ్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ... ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ నుండిదాదాపుగా 200 కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరికను జీర్ణించుకోలేక మా పై ,సబితాఇంద్రారెడ్డిపై కొంత మంది కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నరని అన్నారు. కెఎల్ఆర్ వైఖరి, కాంగ్రెస్ పార్టీతో నియోజక వర్గ అభివృద్ధి కుంటుపడుతుదని తెలిపారు. గ్రామాల్లో గ్రామ పంచాయితీ సిబ్బందికి జీతాలు ఇవ్వడంలేదు ,కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామిలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసి రైతుబంధు పేరుమార్చి రైతు భరోసా 15 వేల రూపాయాలు ఇస్తామని చెప్పి మహేశ్వరం మండలంలో ఇప్పటి వరకు ఏ ఒక్క రైతుకు రైతు భరోసా అందించలేదని అన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో మాసత్తా చాటుతామని అన్నారు. మన్సాన్ పల్లి సర్పంచ్ ,ఎంపిటిసిలతో పాటు ఎంపీపీ జడ్పీటీసీలను కైవసం చేసుకుంటామని తెలిపారు. గతలో బిఆర్ఎస్ పార్టీ నుండే ఎంపీటీసీ సర్పంచ్, జడ్పీటీసీ ఎంపీపీని కైవసం చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సామ జాన్‌రెడ్డి, అంజనేయులు గౌడ్, శ్రీనివాస్‌చారీ, అశోక్ గౌడ్, బాలరాజ్ గౌడ్, వెంకటేష్‌గౌడ్, కువార్ యాదవ్, దయానంద్‌గౌడ్, కుమార్ గౌడ్, మహేష్, మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్కూలు పిల్లలకు నోటుబుక్స్ పంపిణీ చేసిన వీరచారి



శంషాబాద్ మేజర్ న్యూస్ (జూన్ 24) : శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామంలో మాజీ వార్డు సభ్యులు కే వీర చారి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల 1 తరగతి నుండి 5 తరగతి వరకు విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ సభ్యులు ఎం.కృష్ణ , స్కూల్ ప్రిన్సిపాల్ గణేష్ సార్, దేవేందర్ , పి మహేష్ గౌడ్. ఇక్బాల్ , కె. శ్రీకాంత్ యాదవ్, ఎం. శ్రీను , బల్వంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చౌదరి గూడెంలో ఘనంగా రైతు భరోసా సంబురాలు

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:24): మండల కేంద్రము లోని రైతువేదిక లో మంగళవారం నాడు ఘనంగా రైతు బరోసా సంబురాలు జరిగాయి. ఈ కార్య క్రమంలో స్థానిక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజు ఆధ్వర్యములో జరిగింది. సి ఎం. రేవంత్ రెడ్డి గారితో ముఖాముఖి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. రైతు లు వీక్షిం చారు. అనంతరం రాజు మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయేలా కేవలం 9. రోజుల్లోనే రాష్ట్ర రైతులందరికీ రైతుబరోస నిధులు వేశారని ఆయన అన్నారు. ప్రతి రైతు ఆకౌంట్లలోకి జమా చేసిన ఘనత రేవంత్ రెడ్డి కి దక్కిందని రాజు అన్నారు. ప్రజా ప్రభు త్వం రైతు నేస్తం కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎం పి డి ఓ. ప్రవీణ్ కుమార్. హనుమంత్ రెడ్డి. మార్కెట్ డైరెక్టర్ వెంకట నర్సింహారెడ్డి. మా సుల సత్యయ్యా. ఎల్లేశ్వర. ఇజిలిష్. ఏ. బాలయ్యా. మహిళలు. రైతులు పాల్గొన్నారు.



# వన మహోత్సవాన్ని విజయవంతం చేయాలి

## రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూన్ 24): ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి సి.ఎస్ కే.రామ కృష్ణా రావు ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వికారాబాద్ జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, రెవెన్యూ అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సుధీర్, తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, ట్రైని కలెక్టర్ హర్ష్ చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమం, ఇందిరమ్మ ఇండ్ల, ఎరువుల లభ్యత, ఆయిల్ పామ్ పంట విస్తరణ, సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం వంటి పలు అంశాల పై సీఎస్ సుదీర్ఘంగా చర్చించి పలు సూచనలు చేశారు. రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు మాట్లాడుతూ.... 2 లక్షల 30 వేల కు పైగా ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశామని, లక్షకు పైగా ఇండ్ల నిర్మాణ పనులు గ్రౌండ్ అయ్యాయని అన్నారు. పెద్ద వర్షాలు కురవడానికి ముందే మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్, బేస్మెంట్ స్థాయి వరకు నిర్మాణం జరిగేలా చూడాలని సీఎస్ సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తూ సీనరేజి చార్జిలను ప్రభుత్వం రద్దు చేసిందని అన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పెండింగ్ పనులు లబ్ధిదారులు పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు. ప్రస్తుతం ఎంత మేరకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిందో ఎంబీ రికార్డులను నమోదు చేసి లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలని, ప్రభుత్వం మిగిలిన పనులు పూర్తి చేసేందుకు అవసరమైన నిధులు లబ్ధిదారుల ఖాతాలో జమ చేస్తుందని అన్నారు. పిఎం ఆవాస్ యోజన అర్బన్ 2.0 క్రింద మనకు లక్షా 13 వేల ఇండ్లను కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందని, ప్రతి పట్టణం నుంచి కనీసం 500 మంది నిరు పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్‌లకు సీఎస్ సూచించారు. వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఇండ్లకు పంపిణీ చేసే మొక్కల పెంపకం సైతం పరిశీలించాలని, మొక్కలు నాటడంతో పాటు వాటి సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని సీఎస్ కలెక్టర్ లకు సూచించారు. ప్రతి జిల్లా ప్రత్యేకమైన ప్రణాళికను సిద్ధం చేసుకుని వన మహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నాటిన మొక్కల వివరాలను ఎప్పటికప్పుడు జియో కో-ఆర్డినేట్స్‌తో ఆన్ లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో ఎరువుల లభ్యత స్టాక్ పై రివ్యూ పెట్టాలని అన్నారు. జూలై వరకు అవసరమైన స్టాక్ ప్రస్తుతం అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి అవసరమైన ఎరువుల స్టాక్ ప్రొక్యూర్ చేస్తున్నామని అన్నారు. ఎరువుల స్టాక్ ను ప్రత్యేక అధికారులను నియమించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అన్నారు. రిటైల్ విక్రయాలను డిజిటలైజ్ చేయాలని కలెక్టర్ లకు సీఎస్ సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, ఎరువుల షాప్ వద్ద ఎక్కడ కొరత రాకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అన్నారు. లక్షా 25 వేల ఎకరాలలో ఆయిల్ పామ్ పంట సాగు ప్రస్తుత సంవత్సరం విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. రైతులకు లాభసాటి పంట ఆయిల్ పామ్ పట్ల అవగాహన కల్పిస్తూ పంట విస్తరణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సుల ద్వారా దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిని సాధా బైనామా, ఆర్ఓఆర్ సమస్యలు, పట్టాలో కరెక్షన్స్ వంటి వివిధ సమస్యల పై దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఎస్ ఆదేశించారు. అటవీ, పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ, ప్రజలను భాగస్వామ్యం చేస్తూ వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించాలని అన్నారు. జిల్లాలో మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నాలని అన్నారు. ప్రజల్లో వన మహోత్సవం కార్యక్రమం తీసుకుని వెళ్ళాలని, ప్రతి రోజూ ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వసించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వివిధ శాఖల అధికారులతో ఇందిరమ్మ ఇండ్లు, వన మహోత్సవం, సీజనల్ వ్యాధులు, ఆయిల్ ఫామ్ ఎరువులు, భూ భారతి వంటి అంశాల పై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో స్పష్టమైన ప్రగతి కనిపించేలా అధికారులు క్షేత్రస్థాయిలో కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. మొక్కలు నాటడానికి అనువైన ప్రదేశాన్ని చూసి మొక్కల్ని నాటాలని అన్నారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలన్నారు. జిల్లాలో ఆయిల్ ఫామ్ సాగుకు రైతాంగాన్ని ప్రోత్సహించాలని ఆయిల్ ఫామ్ సాగు కొరకు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. భూ భారతి ద్వారా 11802 దరఖాస్తు లు స్వీకరించామని, 7583 దరఖాస్తులను ఆన్లైన్ లో పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రతి దరఖాస్తు ను క్షుణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. దోమల వ్యాప్తిని నిరోధించేందుకు ఫాగింగ్ ఆయిల్ బాల్స్ అందుబాటులో ఉంచాలన్నారు. గ్రామాలలో ప్రతి ఫ్రై డే ను - డ్రై డే గా తూచా తప్పకుండా పాటించాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామ కృష్ణా రావు


వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు.

# కుష్టు రోగులకు కిట్లు అందజేత


కిట్లను అందజేస్తున్న జిల్లా కుష్టు నియంత్రణ అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (జూన్ 24):కుష్టు రోగులకు అంగవైకల్య నియంత్రణ మరియు రిహాబిలిటేషన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కుష్టు నియంత్రణ అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ స్వీయ రక్షణ కిట్లను 30 మందికి అందించారు. ఈ కిట్‌లో ఒక టబ్బు, బకెట్, మగ్, బ్యాండేజ్ లు, యాంటీ బయాటిక్ లు, ఆయింట్మెంట్ లు మరియు పండ్లు, బిస్కెట్లు ఉంటాయి. కుష్టి రోగులకు వారికి కలిగే అంగవైకల్యాన్ని తగ్గించడం కోసం, వారే స్వయంగా గాయాలకు కట్లు కట్టుకునే విధంగా ప్రోత్సహించడం కోసం ఈ స్వీయ రక్షణ కిట్లను అందించడం జరిగినది. కుష్టు రోగులు వారికి అయిన గాయాలను తరచుగా శుభ్రం చేసుకుని, మందులను మరియు ఆయింట్మెంట్లను వాడి బ్యాండేజ్ లతో కట్టుకోవడం ద్వారా వారి గాయాలు తొందరగా తక్కువ అవ్వడమే కాక ఇవి మరింత పెద్దవి కాకుండా అంగవైకల్యం రాకుండా నిరోధించిన వాళ్ళం అవుతాం అని కుష్టు ప్రోగ్రాం అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఎమ్ఓలు నరసింహారెడ్డి, హరిత, విజయభాస్కర్, డాక్టర్ నిఖిల్ మరియు డాక్టర్ రోహిత్ పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ముందుకు సాగాలి

## మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి వెల్లడి


పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**తాండూరు మేజర్ న్యూస్ :(జూన్ 24)** విద్యార్థిని, విద్యార్థులు, తమ తమ చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ముందుకు సాగాలి అని, అప్పుడే విజయం సాధిస్తారు అని తాండూరు మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి పేర్కొన్నా రు. తాండూరు పట్టణంలోని ప్రభుత్వజూనియర్ కళాశాలలో మంగళవారం నాడు విద్యార్థులకు ఉచిత పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి ఫలితాలు రావడంకోసం కష్ట పడి చదువలి అని పేర్కొన్నారు. విద్యార్థుల జీవితాలు మార్చేది చదువు ఒక్కటే అని పేర్కొన్నారు కష్ట పడి చదివితే ఏదైనా సాదించ వచ్చు అని కమిషనర్ విక్రమ్ సింహారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ మంజు నాథప్ప, అధ్యాపకులు. తదితరులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం....

## మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డి



**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (జూన్ 24 ):**అధికారంలోకి వస్తే ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిల పెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పురుషోత్తంరెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ.. నిరుపేదలకు మాత్రమే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేసిందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పాలనలో ఊరికి ఒక్క ఇళ్లు కూడా ఇవ్వలేదన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తామున్నాడు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రవి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో రైతులకు ఎంతో మేలు చేకూరుతుంది

## దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి




దోమ,మేజర్‌న్యూస్ (జూన్ 24):

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో రైతుల ముఖంలో ఆనందం చూస్తున్నామని దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి అన్నారు. ప్రజా ప్రభుత్వం రైతుల ఖాతాలో తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్ల రూపాయలతో చేసిన సందర్భంగా మంగళవారం నాడు దోమ మండల కేంద్రంలో పరిగి శాసనసభ్యులు డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశానుసారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి రైతు ఉత్సవాలను నిర్వహించారు.

ఈ సందర్భంగా దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ . తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో రైతుల ముఖంలో ఆనందం చూస్తున్నామని ఆయన అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో కష్టపరిస్థితిలో ఉన్నప్పటికిని రైతు దేహమే ప్రభుత్వ దేహమని తొమ్మిది రోజుల్లో తొమ్మిది వేల కోట్లను రాష్ట్రవ్యాప్తంగా రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పైన చిత్తశుద్ధినీ తెలియజేస్తుందని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ యాదవ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, దోమ మండల సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాఘవేందర్ రెడ్డి, బంగ్లా యాదయ్య గౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ జాకటి వెంకటయ్య, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలి శివకుమార్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికారం ప్రతినిధి రమేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకుల సత్తయ్య గౌడ్, రాము శేఖర్, పి ఏ సి ఎస్ డైరెక్టర్ శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఇరాన్‌పై అమెరికా దాడులను ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలి

## – సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య



కొత్తూర్, మేజర్‌న్యూస్ (జూన్ 24):ఇరాన్‌పై అమెరికా సామ్రాజ్యవాద దాడిని ప్రజాస్వామ్యవాదులంతా ఖండించాలని సిపిఐ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య కోరారు.కొత్తూర్ మండలం జెపి దర్గాలో సోమవారం సిపిఐ కొత్తూర్, నందిగామ మండలాల మండలాల మహాసభ నిర్వహించారు. మామిడి శేఖర్‌రెడ్డి, గడ్డం జగదీష్‌ల అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని కార్యకర్తలనుదేశించి మాట్లాడుతూ అమెరికా సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాలపై కర్ర పెత్తనం చేస్తూ ఖనిజ సంపద, ఇంధన సంపదపై పెత్తనం సాధించడానికి ఇరాన్‌పై దాడికి పాల్పడుతున్నట్లు ఆరోపించారు. ఈ దాడిని ప్రపంచ దేశాలు, ప్రజాస్వామ్యవాదులు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ 1925 డిసెంబర్26న భారతదేశంలో ఆవిర్భవించి నేటితో 100 సంవత్సరాలు పూర్తవుతుందని, దేశవ్యాప్తంగా శతాబ్ధి ఉత్సవాలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఉమ్మడి మండలాల మహాసభను నిర్వహించడం జరుగుతున్నట్లు చెప్పారు.ఈ మహాసభల అనంతరం గ్రామ గ్రామాన సిపిఐ శతాబ్ధి ఉత్సవాలను నిర్వహించాలని ఆయన పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాబోయే కాలంలో రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నిరుపేదలను గుర్తించి ప్రభుత్వ భూములలో , భూదాన్ భూములలో ఇళ్ల స్థలాల కోసం గుడిసెలు వేయించి సిపిఐ ఆధ్వర్యంలో భూ పోరాటాలు నిర్వహించాలని పార్టీ శ్రేణులు, కార్యకర్తలకు జిల్లా కార్యదర్శి జంగయ్య దిశానిర్ధేశం చేశారు. అనంతరం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, రామస్వామి మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ కార్యకర్తలు ఆందోళన పోరాటాలు నిర్వహించాలన్నారు. ప్రజల పక్షాన నిలిచి సమస్యల పరిష్కారానికి ఆందోళనలు, పోరాటాలు మరింత ఉదృతం చేసి సిపిఐని విస్తరించడానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని వారు సూచించారు.

### నూతన కార్యవర్గం ఎన్నిక

సిపిఐ మహాసభలో కొత్తూరు మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా మండల కార్యదర్శిగా ఎండి షటిల్, సహాయ కార్యదర్శిగా ఎం.శేఖర్‌రెడ్డి, రోజాలు ఎన్నికయ్యారు. అదేవిధంగా కమిటిలో మరో15 మంది కార్యవర్గం కౌన్సిల్ ఏకగ్రీవంగా మహాసభ ఎన్నుకున్నది. అదేవిధంగా నందిగామ మండల కార్యదర్శిగా గడ్డం జంగయ్య, సహాయ కార్యదర్శులుగా రాఘవేందర్, గడ్డం జగదీష్‌లతో పాటు మరో 9 మందిని కమిటీ సభ్యులుగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగిందని సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య ప్రకటించారు. ఈ మహాసభలో మహిళా సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, ఇన్ సాబ్ సంఘం జిల్లా అధ్యక్షుడు మార్బుల్, మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు సక్రు నాయక్, మండల కార్యదర్శులు ఎండి షకిల్, గడ్డం జంగయ్య, సంజీవ కుమార్, జంగయ్య, అజ్మతలి, మహమ్మద్ హుస్సేన్ , తాహెర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు ప్రజాభిప్రాయ సేకరణకు తరలి రావాలి : మండల జే ఏ సి పిలుపు

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( జూన్:24): చౌదరి గూడెం లో నీ పోలీస్ స్టేషన్ ను నూతనంగా నిర్మాణం మండల కేంద్రము లో నే నిర్మించాలని మంగళ వారం నాడు మండల అఖిలపక్షం ఏర్పాటు చేశారు. ఈ అఖిలపక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ ను నూతనంగా లాల్ పహాడ్ లో నిర్మించ కుండా జిల్లేడు- చౌదరి గూడెం మండల కేంద్రము లో నే నిర్మించాలని అఖిల పక్షం తిర్మనిచిందని జే ఏ సి గౌరవ అధ్యక్షులు మచ్చ సుధాకర్ రావు తెలిపారు. ఈ రోజు జరిగిన అఖిలపక్ష సమావేశంలో బీజేపీ. బీ అర్ ఎస్. కాంగ్రెస్ బి యస్ పి. సి పి ఐ. పార్టీలు చర్చకు అయా పార్టీల నాయకులు పాల్గొని జే ఏ సి కమిటీని ఏకగ్రీవ ఎన్నిక కావడం జరిగిందని ఆయన తెలిపారు. కమిటీ ఎన్నిక ఇలా గౌరవ అధ్యక్షులు గా మచ్చ సుధాకర్ రావు. బంగారు రాములు. కన్వీనర్లు గా సయ్యద్ హాఫిజ్. ఎది ర రాజు. మీది గడ్డ బాబు రావు. చంద్రబాబు గౌడ్ లు. కొకన్వీనర్లు గా కమ్మరి భూపాల చారి. కోనేరు శ్రీనివాస్. జబ్బార్. పడ కంటి వెంకటేష్. అనిల్. కొండి యాదయ్య. కోనేరు నర్సింగ్ రావు. అక్రమ్. గూడ వెంకట స్వామి. గంగా బాస్వరాజ్. దానగల్ల రాములు. చెన్నయ్య. జంగయ్య. బిక్షపతి. నర్సింలు. దిమా గణేశ్. పుర్ర రాజు. ఎం డీ. జానీ.



ఇస్మాయిల్. ప్రమోద్. రాములు. అంజయ్య లు పలు పార్టీల నాయకుల ను సభ్యులుగా ఎన్నుకొన్నరని మచ్చ సుధాకర్ రావు తెలిపారు. రేపు ప్రజాభిప్రాయ సేకరణకు మండల పరిధిలోని అన్ని గ్రామాల వ్యాపారులు. అన్ని పార్టీ ల నాయకులు. మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొ నాలని ఆయన కోరారు.

# వెల్జాల్లో రైతు భరోసా సంబరాలు

▶▶ టపాకాయలుకాల్చి, కేక్ కటింగ్ చేసిన కాంగ్రెస్ నాయకులు ▶▶ రైతులుతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రంలో రైతు భరోసా సంబరాలు ▶▶ వెల్జాల్ నిర్వహించిన్న సంబరాల కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జూన్ 24) : మండల పరిధిలోని వెల్జాల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి రైతు భరోసా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 9 రోజుల్లో 9 వేలకోట్ల పైచిలుకు రైతు భరోసా కింద్ర రైతుల ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. మొత్తం ఒక కోటి నలభై తొమ్మిది లక్షల ముప్పై తొమ్మిది వేల నూట పదకొండు ఎకరాలకు రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో జమ చేసిన ఘనత ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికేదక్కిందని అన్నారు. తెలంగాణ రాష్ఠంలో పేదలకు అనేక రకాల సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈనెల 16న రైతు భరోసా నిధులను ప్రారంభించి 24న పూర్తి చేసుకుంటున్న సందర్భంగా రైతులు అందరు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వనాకి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కల్వకుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణ రెడ్డికి తలకొండపల్లి మండల రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగల్ విండో చైర్మన్ ఏ .అంజయ్య గౌడ్, మాజి ఎంపీటీసీలు జి శ్రీనివాస్ మూర్తి, ఎం అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ లు బీ నరసింహ, ఎంఏ. అజీజ్, మండల పార్టీ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, సీనియర్ నాయకులు కే నర్సిరెడ్డి, పి దశరథం, టి కృష్ణయ్య గౌడ్, వి. రాజు. భయ్యా ఇస్తారి, బి బాలస్వామి, పి విష్ణు, ఏ శ్రీనివాస్ గౌడ్, చిల్కం మల్లేష్, చింతకాయల లక్ష్మణ్, కే ప్రకాష్ రెడ్డి, కల్వకోల్ పాపయ్య, ఈ అంజయ్య, బి సత్యం, కే. తిరుపతయ్య, రైతులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితుడికి బిఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు రూ.5వేల ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూన్ 24): మాడ్గుల మండలం సుద్ధపల్లి గ్రామానికి చెందిన గ్యార చందు గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్ నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ సుద్ధపల్లి గ్రామకమిటి అధ్యక్షులు కొప్పుల శివ కుమార్ గౌడ్ మంగళవారం నీమ్స్ ఆసుపత్రికి చేరుకొని బాధితుడు గ్యార చందును పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నట్లు బిఆర్ఎస్ గ్రామకమిటి ఉపాధ్యక్షులు పందుల శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. అనంతరం చందు వైద్య ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శివకుమార్‌గౌడ్ అందజేసినట్లు వారు వివరించారు. అదేవిధంగా బాధితుడి కుటుంబానికి బిఆర్ఎస్ నాయకులు కొప్పుల శ్రీరాములుగౌడ్ 5వేల రూపాయలు, మాజీ ఎంపిటిసి గ్యార వెంకటయ్య వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం అందజేసినట్లు శ్రీకాంత్‌గౌడ్ తెలిపారు. బాధితుడిని పరామర్శించినవారిలో కొప్పుల శివకుమార్‌గౌడ్‌తో పాటు స్థానిక నాయకులు గ్యార శ్రీకాంత్ తదితరులు ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## మాజీ ఎంపీపీ సునితాఆంధ్యానాయక్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూన్24): ప్రజలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ సునితాఆంధ్యానాయక్ అన్నారు. మంగళవారం మండంలోని కొత్వాల్ చెరువు తండాలో అవేర్ సంస్థ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా సునితాఆంధ్యానాయక్ మాట్లాడుతూ... పేద ప్రజలకు ఉచిత వైద్యశిబిరం ఎంతో దోహద పడుతుందని అన్నారు. అవేర్ హాస్పిటల్ వారు అందిస్తున్న సేవలనుకొనియాడరు. అన్ని వైద్య పరిక్షలు నిర్వహించి ఉచిత మందులు పంఫిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్చిరిత,మాజీ సర్పంచ్ శంకర్‌నాయక్,మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్,రవీందర్,గోపాల్ నాయక్,మున్య నాయక్,లులూ, సూర్య, రమేష్, రెడ్యా,రాజు,శశికాంత్,గోపిసింగ్,యాదగిరి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వొద్దు



శంషాబాద్, మేజర్ న్యూస్ (జూన్ 24) : మద్యాహ్న భోజన పథకం స్వచ్ఛంద సంస్థలకు అప్పగించోద్దు మరియు కార్మికులకి గౌరవ వేతనం, బిల్లులు చెల్లించాలని తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లాలో శంషాబాద్, హయత్నగర్ మండలాల్లో అక్షయ పాత్ర స్వచ్ఛంద సంస్థల వారు వచ్చి స్కూల్ విద్యాకమిటి చైర్మన్లతో మాట్లాడి సంతకాలు పెట్టించారు. ఆయా మండలాల్లో ఎం.ఇ.ఓ.లకు అక్షయ పాత్ర స్వచ్ఛంద సంస్థకు ఇవ్వాలని దరఖాస్తు పెట్టుకున్నారు. కావున రంగారెడ్డి జిల్లాలో మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయ పాత్రకు ఇవ్వకూడదు. మేము ఈ పథకంలో 23 సంవత్సరాలుగా పనిచేస్తు జీవనం సాగిస్తున్నాము కవున రంగారెడ్డి జిల్లాలో అక్షయ పాత్రకు ఇవ్వకూడదని ఎంఈవోలకి వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా వారు ప్రభుత్వానికి చేసిన డిమాండ్లు 1. పెండింగ్ బిల్లులు తక్షణమే చెల్లించాలి. 2. అక్షయ పాత్ర, స్వచ్ఛంద సంస్థలకు మధ్యాహ్న భోజన పథకాన్ని ఇవ్వరాదు. ఈ కార్యక్రమంలో వై.స్వప్న, రాష్ట్ర అధ్యక్షులు ఎస్.అలివేలు, జిల్లా అధ్యక్షులు గణేష్ జిల్లా ఉపాధ్యక్షులు కె.గణేష్, షాబాద్ మండల అధ్యక్షులు సి. లావణ్య, కె. రజిత వి. కమలమ్మ బి మీరాబాయి, ఎం. మల్ల మ్మ పి.మేరీ కే.సరిత, పి. సువర్ణ, రమాదేవి, ఐ సంత తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవాన్ని ప్రజల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి - సీఎస్

- ప్రభుత్వ ప్రాధాన్యత అంశాలపై సీఎస్ సమీక్ష
- మేడ్చల్ కలెక్టర్ మను చౌదరి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా అధికారులు


సీఎస్‌తో వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అధికారులతో కలిసి పాల్గొన్న కలెక్టర్ మను చౌదరి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(జూన్,24):** రాష్ట్రవ్యాప్తంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించి విజయవంతం చేయాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కే. రామకృష్ణారావు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. మంగళవారం ఆయన హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై సమీక్ష చేపట్టారు. ఈ సమావేశంలో అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆన్‌లైన్ ద్వారా హాజరయ్యారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సమీకృత కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. అదనపు కలెక్టర్లు డా. రాధిక గుప్తా, డి. విజయేందర్ రెడ్డి, డిఆర్ఓ హరిప్రియ, ఇతర శాఖల అధికారులు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

సీఎస్ మాట్లాడుతూ, ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 30 వేల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేసినట్టు తెలిపారు. వీటిలో లక్షకు పైగా ఇండ్లు గ్రౌండింగ్ దశలో ఉన్నాయని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురవకముందే బేస్‌మెంట్ స్థాయి వరకు అయినా నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఇందిరమ్మ ఇండ్ల కోసం ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్నదని, సీనరేజ్ ఛార్జీలను ప్రభుత్వం రద్దు చేసినట్టు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను లబ్ధిదారులే పూర్తి చేసుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్టు వివరించారు. వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రతీ జిల్లాలో ప్రత్యేక ప్రణాళికతో నిర్వహించాలని సూచిస్తూ, మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణపై కృషి చేయాలని సూచించారు. నాటిన మొక్కల వివరాలను జియో కోఆర్డినేట్స్‌తో ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ప్రతి రోజు ఒక్కో శాఖ ఆధ్వర్యంలో మొక్కల నాటింపు కార్యక్రమం నిర్వహించాలని తెలిపారు. మంత్రులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని అటవీ మంత్రి సురేఖ సూచించారు. వీఐపి పర్యటనల సందర్భాల్లో తప్పనిసరిగా మొక్కలు నాటే విధంగా చూడాలన్నారు. అటవీ ప్రాంతాల్లో కోతులకు అవసరమైన పండ్ల మొక్కలను బ్లాక్ స్థాయిలో నాటి సంరక్షించాలని సూచించారు. భూ భారతి చట్టం కింద దాదాపు 8 లక్షల 27 వేల దరఖాస్తులు వచ్చాయని, వీటిలో సాధా బైనామా, ఆర్.ఓ.ఆర్ సవరణలు, పట్టాదారుల మార్పులు వంటి అంశాలున్నాయని తెలిపారు. వచ్చే ఆగస్టు 15 నాటికి ఈ దరఖాస్తుల పరిష్కారం పూర్తి చేయాలని కలెక్టర్లకు సూచించారు.

రాష్ట్రవ్యాప్తంగా జూలై వరకు అవసరమైన ఎరువుల స్టాక్ అందుబాటులో ఉందని, సెప్టెంబర్ నాటికి కావాల్సిన మిగిలిన స్టాక్‌ను ప్రోక్యూర్ చేస్తున్నట్టు పేర్కొన్నారు. ఎరువుల షాపుల్లో కొరత తలెత్తకుండా పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారులను నియమించాలని సూచించారు. వ్యవసాయ సహకార సంఘాలు, రిటైల్ విక్రయాల ద్వారా సరఫరాను డిజిటలైజ్ చేయాలన్నారు.

ఈ ఏడాది లక్షా 25 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ పంట సాగు విస్తరించేందుకు లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని, రైతులకు లాభదాయకంగా ఉండే ఈ పంటపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని చెప్పారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. టీబీ ముక్త భారత్ కార్యక్రమం కింద, లక్షణాలున్న వారిని పరీక్షించి అవసరమైన చికిత్స అందించాలని పేర్కొన్నారు.

# మనోభావాలు దెబ్బతీసేలా దూషించారని నిరసన

## ఎస్ఐని సస్పెండ్ చేయాలని పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా


పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహిస్తున్న విశ్వహిందు పరిషత్, భజరంగ్‌దళ్, బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు



బొంరాస్‌పేట్ ఎస్సై రవూఫ్

బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (జూన్ 24): హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా దూషించిన బొంరాస్‌పేట్ ఎస్ఐ రవూఫ్‌ను వెంటనే సస్పెండ్ చేయాలని విశ్వహిందు పరిషత్, భజరంగ్ దళ్, బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం బొంరాస్‌పేట్ మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. బొంరాస్‌పేట్ మండలంలోని ఎన్మెపల్లి గ్రామానికి చెందిన వడ్ల రవీంద్రచారి ఇటీవల సీఎం రేవంత్‌రెడ్డిపై వచ్చిన ఓ పోస్టును స్టేటస్‌లో పెట్టి సోషల్ మీడియాలో వైరల్ చేయడంతో కాంగ్రెస్ కార్యకర్తలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆదివారం పోలీసు సిబ్బంది వడ్ల రవీంద్రచారిని స్టేషన్‌కు తీసుకురాగా ఎస్సై అందుబాటులో లేకపోవడంతో ఫోన్ తీసుకొని మరుసటి రోజు రావాలని వదిలిపెట్టారు. సోమవారం ఉదయం పోలీసుల ఆదేశాల మేరకు స్టేషన్‌కు వెళ్లగా ఎస్సై తన పట్ల దుర్భాషలాడుతూ బొట్టు పెట్టుకొని స్టేషన్‌కు వచ్చావా, తుడిపేయాలన్నారని రవీంద్రచారి ఆరోపించాడు. ఈ విషయం తెలుసుకున్న విశ్వహిందు పరిషత్, భజరంగ్‌దళ్, బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు ఎస్సై తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ బొంరాస్‌పేట్ పోలీస్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహించారు. కొడంగల్ సీఐ శ్రీధర్‌రెడ్డి, ఎస్సైలు సత్యనా రాయణ, యాదగిరి, రవిగౌడ్‌లు వారిని సముదాయిస్తూ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. నిరసనలో విశ్వహిందు పరిషత్, భజరంగ్‌దళ్ నాయకులు, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు శ్రావణ్‌గౌడ్, బాబయ్యనాయుడు, మల్లేశ్, రామక్రిష్ణగౌడ్, శేరి నారాయణరెడ్డి, శ్రీను, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి...

- మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్
- కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్


స్వీట్లు తినిపించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

**కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (జూన్ 23):** రైతాంగ అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, కాంగ్రెస్ బ్లాక్ టు అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ పేర్కొన్నారు. 9 రోజులలో రాష్ట్రంలో రూ.9వేల కోట్ల రూపాయలు రైతు భరోసా అందించిన సందర్భంగా కుల్కచర్ల మండల కేంద్రంలోని రైతులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రైతు భరోసా కింద వికారాబాద్ జిల్లా రైతులందరికీ రూ.318 కోట్ల రూపాయలు రైతు భరోసా అందించిన ప్రజా పాలన తెలంగాణ ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, మండల నాయకులు శివానంద్, శ్రీనివాస్, మొగులయ్య, శ్రీనివాస్ నాయక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# ముడుచింతలపల్లిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**షామీర్ పేట,మేజర్ న్యూస్ (జూన్ 24):** రైతు భరోసా కార్యక్రమం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో ముఖాముఖి సంభాషణ చేపట్టిన సందర్భంగా ముడుచింతలపల్లి మున్సిపల్ కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఆయన చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో.. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ తోటకూర వజ్రేశ్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బోంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపాలిటీ నాయకులు,రైతులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దమ్మాయిగూడ మున్సిపాలిటీలో...

## నూతన కమిషనర్‌గా వెంకట్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



**కీసర, మేజర్ న్యూస్ (జూన్24):** దమ్మాయిగూడ మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం నాడు ఎన్. వెంకట్ రెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనకు పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఇంతకు ముందు మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన ఎ. నాగామణి వెంకట్ రెడ్డికి సాదరంగా స్వాగతం పలికారు. కొత్త కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# పెద్దేముల్ రైతు వేధికల్లో రైతు బరోసా విజయోత్సవం


పెద్దేముల్‌లో రైతు వేధికల్లో సీఎం సందేశాన్ని వీటున్న రైతులు అధికారులు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ (జూన్ 24):** పెద్దేముల్, తట్టెపల్లి రైతు వేధికల్లో మంగళవారం వీసీ యూనిట్ ద్వార తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంతు రెడ్డి నిర్వహిం చిన ప్రత్యక్ష ప్రసార కార్యక్రమంలో పెద్దేముల్, తట్టెపల్లి, హన్మాపూర్, గాజీపూర్, బండమీదిపల్లితో పాటు పలు గ్రామాల రైతులు పాల్గోన్నారు. రైతు బరోసా డబ్బులు రైతుల ఖాతాల్లో జమచేయడంతో పాటు పలు వ్యవసాయ ఆంశాలపై సీఎం మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో పెద్దేముల్ తహాసీల్ధార్ వెంకటేష్ ప్రసాద్,డిప్యూటి తహాసీల్ధార్ శ్రీనివాస్, ఏఈఓలు వినయ్‌కుమార్, తేజశ్వి, నాయకులు, రైతులు లోంక నర్సిములు, శోభరాణి, బుజ్జమ్మ, డివై పెద్ద నర్సిములు, ఎగ్బాల్‌తో పాటు పలు గ్రామాల రైతులు పాల్గోన్నారు.



రైతు బరోసా విజయోత్సవంలో పాల్గోన్న నాయకులు, అధికారులు

# డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి పని చేయాలి

## జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జూన్ 24):** ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిర్మూలనకు కట్టుబడి పని చేయాలని జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి పేర్కొన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత నిస్తూ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ.... మహిళలు మరియు బాలికలపై జరిగే అఘాయిత్యాలకు సంబంధించి నమోదైన కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలని, అటువంటి నేరాలకు పాల్పడే వారిపై ఎటువంటి జాప్యం లేకుండా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నేరస్థుల నేర చరిత్రను పూర్తిగా పరిశీలించి, అవసరమైతే వారిపై రౌడీ షీట్‌లు తెరవాలని, పీడీ యాక్ట్ కింద కూడా కేసులు నమోదు చేయడానికి తగిన రికార్డులను సిద్ధం చేయాలని సూచించారు. సమాజంలో మహిళలు, బాలికలకు పూర్తి భద్రత కల్పించడం పోలీసుల ప్రాథమిక బాధ్యత అని ఆయన పునరుద్ఘాటించారు. ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నిర్మూలన కొరకు కష్టపడి పని చేయాలని తెలిపినారు. **పెండింగ్ కేసుల పరిష్కారం:** పోలీస్ స్టేషన్లలో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని, విచారణను వేగవంతం చేసి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. **నాన్-బెయిలబుల్ వారెంట్లు పాత నేరస్థులు:** జారీ అయిన నాన్-బెయిలబుల్ వారెంట్ల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పాత నేరస్థుల కదలికలపై



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పి నారాయణ రెడ్డి

నిఘా ఉంచి వారిని నియంత్రించాలని స్పష్టం చేశారు. **గ్రామాలపై అవగాహన మరియు అప్రమత్తత:** ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, గ్రామాల్లో శాంతిభద్రతల పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని, అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. **రోడ్డు ప్రమాదాలు మరియు ఆత్మహత్యలు:** రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్యలకు గల కారణాలను గుర్తించి, వాటిని నివారించడానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా న వె ా ద వ ు త ు న్న హాట్‌స్పాట్‌లను గుర్తించి, ఆ ప్రాంతాలలో నిరంతర పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలలో అవగాహన కల్పించడానికి కళాజాత



బృందాల ద్వారా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. **అక్రమ కార్యకలాపాల నియంత్రణ:** ఇసుక అక్రమ రవాణా, గుట్కా విక్రయాలు, మరియు పీడీఎస్ బియ్యం అక్రమ నిల్వలు, రవాణాను అరికట్టడానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. **సీసీటీవీల ప్రాముఖ్యత:** నేరాల నియంత్రణలో సీసీటీవీ కెమెరాల పాత్ర చాలా కీలకమని, ప్రజలలో సీసీటీవీల ఏర్పాటుపై అవగాహన కల్పించాలని, వాటి ప్రాముఖ్యతను వివరించాలని కోరారు.

**వారాంతపు తనిఖీలు:**

వారాంతపు రోజుల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు, ఓపెన్ డ్రింకింగ్ నివారణ, మరియు వాహనాల తనిఖీలను పటిష్టంగా నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలోని ప్రతి ఫంక్షనల్ వర్టికల్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ టివి హనుమంత్ రావు, జిల్లాలోని డిఎస్పి అధికారులు, జిల్లాలోని ఇన్‌స్పెక్టర్లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బి. ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం

## చేసిన వ్యక్తులను కఠినంటా శిక్షించాలి



**దోమ, మేజర్ న్యూస్ (జూన్ 24):** వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పుట్టపహాడ్ గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని దోమ మండల ఏం ఆర్ పి యస్ కమిటీ సమావేశంలో దోమ మండల కేంద్రంలో లోని పోలీసు స్టేషన్ లో పుట్టపహాఢ్ గ్రామంలోని అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి అని మెమొరాండం అందజేశారు. ఇందులో దోమ మండలఏం ఆర్ ఆర్ ఎస్ అధ్యక్షులు దిర్సంపల్లి బందెయ్య, ఉపాధ్యక్షులు బొంపల్లి వెంకటేష్, మోత్కూరు వెంకటేష్, కొండాయి పల్లి రమేష్, దొర్నల్ పల్లి శ్రీనివాస్,దోమ గణేష్, ఐనాపూర్ లక్ష్మణ్, పాలెపల్లి శేఖర్, దోమ విజయ్ కుమార్ , గొడుగోని పల్లి నర్సింలు, దోమ ప్రవీణ్ ,దోమ నరేష్, పాలేపల్లి శశి కుమార్, దిర్సంపల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతో ముందుకు సాగుదాం

## బీసి సేన మండల మహిళా అధ్యక్షురాలు జలజ



రాసుమల్లగూడెం గ్రామంలో నూతనంగా ఎన్నికైన మహిళా కమిటీ

**ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (జూన్ 24):** బీసిలంతా ఐక్యతతో ముందుకు సాగి అనుకున్న లక్ష్యాలను సాదించుకుందామని ఫరూఖ్‌నగర్ మండల బీసి సేన అధ్యక్షురాలు జలజ పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలో ని రాసుమల్లగూడెం గ్రామంలో బీసి సేన గ్రామ మహిళా కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మహిళలంతా చైతన్యవంతులుగా మారి బీసిల అభివృద్ధికి కృషిచేయాలన్నారు. గ్రామాలలో నిరంతరం పర్యటిస్తూ కమిటీలు వేయడం జరుగుతుందని, బీసిలందరిని చైతన్యపరచడమే లక్ష్యంగా ఈ కమిటీలు ఏర్పాటవుతున్నాయని తెలిపారు. రాజకీయ రంగంతో పాటు ఆర్థికంగా బీసి మహిళలు అన్ని విదాలుగా ముందుకు పోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసి సేన జిల్లా నాయకులు మేకల వెంకటేష్, అసెంబ్లీ మహిళా అధ్యక్షురాలు బాస వరలక్ష్మి, నందిగామ మండల ఉపాద్యక్షులు న ర్సింలు, చౌదరిగూడ మండల మహిళా అధ్యక్షురాలు ప్యాట జయ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, మండల ఉపాద్యక్షురాలు స్రవంతి రాజ్, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# కేశంపేటలో కాంగ్రెస్ రైతు భరోసా సంబరాలు

## - సీఎం, ఎంఎల్ఏ చిత్రపటాలకు పాలాభిషేకం

**కేశంపేట, మేజర్‌న్యూస్ (జూన్ 24):** తెలంగాణ ప్రభుత్వం రైతులకు రైతు భరోసా డబ్బులు విడుదల చేయడంపై కేశంపేట మండల కేంద్రంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గూడ వీరేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించాయి. ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం గత 9 రోజులుగా రైతు భరోసా కింద 70 లక్షల 11 వేల 984 మంది రైతుల ఖాతాల్లో 9 వేల కోట్లు జమ చేయడం పట్ల పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ సంబరాలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్ చిత్రపటాలకు నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం అల్వాల రైతువేదికలో వీడియో కాన్ఫరెన్స్‌లో రైతుభరోసాపై



కేశంపేట మండల కేంద్రంలో రైతుభరోసా సంబరాల్లో సీఎం, ఎంఎల్ఏ చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

సీఎం సందేశాన్ని కాంగ్రెస్ నాయకులు, రైతులు విన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు భాస్కర్‌గౌడ్, కరుణాకర్, నాయకులు శ్రావణ్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, చెవెళ్ల నర్సింలు, రూప్లానాయక్, అనసూయమ్మ, సురేష్‌రెడ్డి, రావుల పెంటయ్య, కరుణాకర్‌రెడ్డి, తుమ్మల గోపాల్, పర్వతాలు, రాములు, సురేష్, భీమయ్య, భాస్కర్‌నాయక్, పాండు, సరికొండ రమేష్, కుమ్మరి నవీన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధిని పేదలు సద్వినియోగం చేసుకోవాలి

## మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

**కందుకూరు, మేజర్‌న్యూస్ (జూన్ 24):** అనారోగ్యంతో బాధపడుతూ ఆపదలో ఉన్న పేదలకు సీఎం సహాయ నిధి కొండంత అండ అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. మండలంలోని బాచుపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి జంగయ్యకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 33 వేల రూపాయలు మంజూరు అయ్యాయి. అట్టి చెక్కును మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారునికి అందించారు. పేదలు సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు దువ్వాసి నర్సింహ, తాజా మాజీ సర్పంచ్, ఎంపీటీసీలు యాలాల శ్రీనివాస్, గుండాల సురేష్, గ్రామ యూత్ అధ్యక్షుడు ఎగిరిశెట్టి నరేష్, ఉపాధ్యక్షుడు ఎగిరిశెట్టి రాజు, గ్రామ పెద్దలు కొంతం ప్రతాప్‌రెడ్డి, ఏ.రాములు,ఏ.లక్ష్మయ్య, ఏ.నర్సింహ, తదితరులు పాల్గొన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

సూర్య
విలేకరులు కావలెను
ఈ క్రింది ప్రదేశములలో వార్తలు సేకరించుటకు విలేకరులు కావలెను. వార్తా సేకరణలో అనుభవం, వార్తా రచనపై ఆసక్తి, ప్రజా సమస్యలపై అవగాహన, చొరవ ఉన్న యువకులకు ప్రాధాన్యం ఇవ్వబడును.
కావలసిన సెంటర్లు
మేడ్చల్ మండలం, మేడ్చల్ మున్సిపాలిటీ,
గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ
ఆసక్తి గల అభ్యర్థులు సంప్రదించవలసిన నెంబర్
9652717123, 9948093110
సూర్య కార్యాలయం
Surya Soudha, Plot No.185, Siddi Vinayaka Nagar,
Opp: Hi-Tech City, Near YSR Statue, 100 Ft. Road,
Madhapur, Hyderabad - 500 072

# సీఎం రేవంత్‌కు రైతుల కృతజ్ఞతలు

▸ భరోసా నిధులతో మేడ్చల్ జిల్లాలో హర్షం ▸ అన్ని మండలాలకు నిధుల మంజూరు - రైతుల ఆనందం

మేడ్చల్ జిల్లా,ప్రతినిధి,మేజర్ న్యూస్ (జూన్ 24): రాష్ట్ర ప్రభుత్వం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అన్ని మండలాల రైతులకు రైతు భరోసా నిధులను మంగళవారం విడుదల చేసింది. గత వారం రోజులుగా కేవలం మూడుచింతలపల్లి మండలా నికి మాత్రమే నిధులు మంజూరు కావడంతో మిగతా మండలాల రైతులు అసంతృప్తితో జిల్లా కలెక్టరేట్ వద్ద ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. తాజాగా అన్ని మండలాలకు నిధులు చేరడంతో రైతాంగం హర్షం వ్యక్తం చేసింది. ముఖ్యంగా మేడ్చల్ నియోజకవర్గ పరిధిలోని కీసర మండల రైతులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డికు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమం పట్ల సీఎం తీసుకుంటున్న చొరవను వారు కొనియాడా రు."పెరుగుతున్న సాగు ఖర్చుల మధ్య రైతు భరోసా నిధులు మాకు ఎంతో ఉపశమనం ఇచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు," అని కీసర మండలానికి చెందిన రైతు రామిడి సంతోష్ రెడ్డి తెలిపారు."ఈ సహాయం సరైన సమయంలో వచ్చింది. ప్రస్తుతం పంట సీజన్ ప్రారంభం కావడంతో పెట్టుబడులకు ఇది ఎంతో ఉపయోగపడుతోంది," అని రైతు పన్నాల బుచ్చిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు.ఈ సంద ర్భంగా జిల్లా వ్యవసాయ అధికారిణి కె. చంద్ర కళ మాట్లాడుతూ – "విడతల వారిగా ప్రతి అర్హ రైతుకు పంట సాయం అందేలా చర్యలు తీసుకుం టున్నాము. డాటా వరిఫికేషన్ పూర్తయిన వెంటనే ఖాతాల్లోకి జమ చేయబడతాయి," అని తెలిపారు.


జిల్లా వ్యవసాయ అధికారిణి కె.చంద్ర కళ

# దోమ మండల పరిధిలోని దిర్సంపల్లి టిబి ముక్త అభియాన్ కార్యక్రమము

**దోమ, మేజర్ న్యూస్ (జూన్ 24)**: దోమమండలపరిధిలోని దిర్సంపల్లి సబ్ సెంటర్ పరిధిలో బడెంపల్లి, కొండహిపల్లి, గంజిపల్లి, దిర్సంపల్లి తండా.టిబి ముక్తాభియాన్ కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధ రక్తపోటు హెచ్ఐవి ధూమపానము మధుమేహము తదుపరి వ్యాధులపై అవగాహన కల్పించారు. సీఐ – బి టెస్ట్ డోస్20 మందికి ఇచ్చినట్లు తెలిపారు. ఎక్రేస్ పరీక్షకు 15 మంది పంపించినారు. పరీక్షలు అవసరమైన వారికి చేయించినారు 15 రోజుల పైబడిన వారికి దగ్గు ఛాతిలో నొప్పి జ్వరము బరువు తగ్గుట ఆయాసము ఉన్నవారు కచ్చితంగా తెమల పరీక్ష చేయించుకోవాలి అని పౌష్టికాహారం కొరకు ప్రతి టిబి పేషెంటుకు 1000 రూపాయలు ప్రతి నెల వారి బ్యాంకు ఖాతాలో జమ చేయబడును వీరికి 6 నెలలు మందులు ఉచితంగా అందించబడును అదేవిధంగా హెచ్ఐవి తో ఉన్న ప్రతి ఒక్కరూ తెమడ పరీక్ష చేయించుకోవాలని సూచించినారు. ఈ కార్యక్రమము 100 రోజులు టిబి అవగాహన కల్పించడం సర్వే చేయించి 77 మందికి పేషెంట్స్ ను గుర్తించడం ఇందులో20మంది పేషెంట్లు ఎక్రేస్‌కు వికారాబాద్ జిల్లా హాస్పిటల్ కు పంపించారు. వారికి మందులు సరఫరా చేయడము జరుగుతుందని జిల్లా టిబి అధికారి డాక్టర్ రవీంద్ర యాదవ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజిత మెడికల్ ఆఫీసర్. సి ఏచ్ ఓ విజయ్ లక్ష్మి.హెసి ఓ ప్రభు లింగం.ఏం ఎల్ ఏచ్ పి ఎస్ అఖిల్ . శ్రీకాంత్. చందర్. సీతాబాయి.పి ఏహ్ ఎన్ కుసుమ కుమారి . సూపర్వైజర్ వేనీ కాయమ్మ .నిర్మల. గోపాల్ టిబి హెల్త్ విజిటార్ రాజు నాయక్ డి ఇ ఓ విజయ్ ఏఎన్ఎనీ ప్రేమీల ఆశలు ప్రజలు పాల్గొన్నారు.



# ప్రోటోకాల్ పాటించని అధికారులపై చర్యలు తీసుకోవాలి




ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి

**ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(జూన్, 24):** ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో అధికారిక కార్యక్రమాల సభ వేదికపై ఎలాంటి పదవులు లేని కాంగ్రెస్ నాయకులను కూర్చోబెడుతూ అధికారులు ప్రోటోకాల్ కు తిలోదకాలు ఇస్తున్నారని ఘట్‌కేసర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు కొమ్మిడి మహిపాల్ రెడ్డి ఆరోపించారు. మంగళవారం ఘట్‌కేసర్ ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ ఎలాంటి పదవులు లేని అధికార పార్టీ నాయకులు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేస్తున్నారని, అధికారిక కార్యక్రమాలలో సభా వేదికపై కూర్చుంటున్నారని మండిపడ్డారు. ప్రోటోకాల్ పాటించని అధికారులపై కలెక్టర్ కు ఫిర్యాదు చేశామని, వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అవకతవకలు జరిగాయని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఇందిరమ్మ కమిటీలు తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించారని అనర్హులకు కేటాయించి అర్హులకు అన్యాయం చేశారని వాపోయారు. ఇప్పటికైనా అర్హులను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మున్సిపల్ బిజెపి ఉపాధ్యక్షులు పసులాది చంద్రశేఖర్ ముదిరాజ్, నాయకులు రామతీర్థ, కిషోర్ గౌడ్, నరేష్ ముదిరాజ్, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ పేరు మీద మొక్క నాటారు... నాగారంలో మహిళా మోర్చా వినూత్న కార్యక్రమం

మోదీ పిలుపుకు స్పందనగా మేడ్చల్ రూరల్‌లో మొక్కల పంపిణీ

కీసర,మేజర్ న్యూస్ (జూన్ 24):
శ్రీ శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ (జూన్ 23) నుండి జన్మదినం (జూలై 6) వరకు నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఉదయం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్ఎల్‌నగర్ శ్రీ స్వయంభూ అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద మహిళా మోర్చా ఆధ్వర్యంలో "అమ్మ పేరు మీద మొక్క నాటే కార్యక్రమం" నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీ వేణుగోపాల్ ఆధ్వర్యం వహించగా, రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి కొల్లి మాధవి, జిల్లా అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్, నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ చంద్రారెడ్డి, జిల్లా సెక్రటరీ శ్యాంసుందర్ శర్మ, శ్రీనివాస్ గౌడ్, మహిళా మోర్చా ప్రధాన కార్యదర్శి సుజాత నాయక్, సంధ్యారెడ్డి, రవీందర్ రెడ్డి, పోతంశెట్టి, సురేందర్, శ్రీనివాస్, జ్యోతి, పాండే, శైలజ, విజయలక్ష్మి, శారద తదితర నాయకులు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణతో పాటు కుటుంబ బంధాలను గుర్తు చేసేలా "అమ్మ పేరుతో మొక్క" అనే వినూత్న థీమ్‌పై ఈ కార్యక్రమం నిర్వహించామని నాయకులు తెలిపారు. మొక్కల నాటంతో పాటు స్థానికులకు మొక్కలను పంపిణీ చేశారు.



# రైతు సంబరాలకు వెళుతున్న రైతులు


పెద్దేముల్ మండల మంబాపూర్ క్లస్టర్ నుండి వెళుతున్న రైతులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ ( జూన్ 24):
హైద్రాబాద్ సచివాలయంలో మంగళవారం నిర్వహించిన రైతు సంబరాల ముఖాముఖి కార్యక్రమానికి పెద్దేముల్ మండల మంబాపూర్, దుగ్గాపూర్, చైతన్యనగర్, మదనంతపూర్‌తో పాటు పలు గ్రామాల రైతులు బస్సుల్లో బయలుదేరారు. ఈ కార్యక్రమంలో పెద్దేముల్ వ్యవసాయ అధికారి పవన్ ప్రీతం, తాండూరు, పెద్దేముల్ మండల ఏఈఓలు శ్రావన్, చంద్రకళ, వికారాబాద్ జిల్లా మత్స్యకారుల సంఘం డైరక్టర్ నర్సిములు, మంబాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటి అధ్యక్షుడు మైసూస్, చైతన్య నగర్ మాజీ సర్పంచ్ ఆంజయ్య, రైతులు ఆశోక్‌రెడ్డి,రాజు నాయక్, బిచ్చప్ప, లింగేష్, రాజు, పీటర్ యాదయ్య, వెంకటయ్య, శ్రీనివాస్, ఆంజనేయులు, లాలప్పతో పాటు పలు గ్రామాల రైతులు పాల్గోన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు అన్ని విధాలల్లో అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో ప్రతి నెల అవగాహణ కార్యక్రమాలతో పాటు రైతులల్లో ముఖ్యమంత్రి రేవంతురెడ్డి ముఖాముఖి కార్యక్రమాన్ని కూడ నిర్వమించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి పవన్ ప్రీతం తెలియచేశారు.

## ఘనంగా ఎమ్మెల్యే తనయుడు బుయ్యని అవినాష్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు


తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జె. నాగప్ప

**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (జూన్ 24):** తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తనయుడు బుయ్యని అవినాష్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం తాండూరు మండల పరిధిలోని గౌతాపూర్ చౌరస్తాలో తాండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జె. నాగప్ప ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మండల పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఒకరికొకరు కేకును తినిపించుకున్నారు.అనంతరం బుయ్యనీ మనోహర్ రెడ్డి తాండూరు నియోజకవర్గలో చేస్తున్న అభివృద్ధి పనులను గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రామచంద్రారెడ్డి, మల్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, కొత్త కాపు నారాయణరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, హరీశ్వర్ రెడ్డి, కోతి గోపాల్, శ్రీశైలం గౌడ్, ఎల్ రెడ్డి, మహేందర్ రెడ్డి రాసనం, జన్య వెంకటేష్, జై లక్ష్మప్ప, శ్రీకాంత్ రెడ్డి, ఇస్మాయిల్, శ్రీనివాస్ గౌడ్, రాజు చిట్టి ఘనపూర్. చంద్రవంచా విజయ్ కుమార్, కోట బాస్ పల్లి రాజశేఖర్ రెడ్డి,శేఖర్, పాల్గొన్నారు.

## శ్రీ అంజనేయ శిరిడి సాయి అయ్యప్ప దేవాలయం ఆవరణలో రాజకీయ పార్టీల జెండాలు వేరే ప్రాంతాలకు తరలించాలి

- ఆలయ ట్రస్టు బోర్డు చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జూన్ 24) :**
పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ శ్రీ అంజనేయ శిరిడిసాయి అయ్యప్ప స్వామి దేవాలయం ముందు ఉన్న రాజకీయ పార్టీల జెండాలను వేరే ప్రాంతానికి తరలించాలని ఆయా పార్టీల నాయకులను కోరినప్పటికి, వారు ఇట్టి విషయాన్ని రాజకీయం చేస్తున్నారని, అధికారులు స్పందించి పార్టీల జెండాలను వేరే ప్రాంతానికి తరిలించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆలయ కమిటీ చైర్మన్ బాలగోని బాలరాజ్ గౌడ్ కోరారు. మంగళవారం ఈ మేరకు పోచారం మున్సిపాలిటీ కమిషనర్ వీరారెడ్డి, పోచారం ఐటీ కారిడార్ పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు. గత కొన్ని రోజుల క్రితం ఆలయం ముందు ఉన్న పార్టీల జెండాలను వేరే ప్రాంతానికి తరలించాలి, వాటి నిర్మాణానికి కావాల్సిన ఖర్చు ఆలయ ట్రస్టు భరిస్తుందని ఆయా పార్టీల నాయకులతో చర్చించినప్పుడు సమ్మతించిన వారు, నేడు తిరిగి అక్కడే నిర్మించి రాజకీయం చేస్తున్నారని అన్నారు. ఆలయాలకు 100 మీటర్ల దూరం ఉండానికి చట్టాలు చెపుతున్నప్పటికి అవేమి పట్టించుకోకుండా ఆలయం అతి సమీపంలో జెండాలు ఉంచడంతో భక్తులకు ఇబ్బందికరంగా మారుతున్నాయని తెలిపారు. దీనిపై అధికారులు పార్టీల నాయకులతో చర్చించి పార్టీల జెండాలను వేరే ప్రాంతానికి తరలించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# రైతులు లేకుండానే రైతు భరోసా సంబరాల కార్యక్రమం

▶▶ రైతు భరోసా సంబరాల కార్యక్రమానికి రైతులకు సమాచారం లేదా? ▶▶ రైతు భరోసా సంబరాలకు రైతులకు సమాచారం ఇవ్వని వ్యవసాయ అధికారులు ▶▶ వ్యవసాయ అధికారులపై చర్యలు తీసుకోవాలని రైతుల డిమాండ్



శంకరపల్లి మేజర్ న్యూస్ (జూన్ 24) ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు భరోసా ఇవ్వడానికి రైతు భరోసా సంబరాలు నిర్వహిస్తుంటే, అధికారులు మాత్రం రైతులకు సమాచారం ఇవ్వకుండానే రైతు భరోసా సంబరాలు జరుపుకుంటున్నారు. శంకరపల్లి మండలంలోని మోకిల గ్రామంలో మంగళవారం రోజున రైతు వేదిక లో అధికారులు రైతు భరోసా సంబరాల కార్యక్రమం నిర్వహించారు. మోకిలా గ్రామ పరిధిలో సుమారు 9000 మంది రైతులు ఉన్న రైతు సంబరాల కార్యక్రమానికి రైతులకు సమాచారం ఇవ్వకుండా వ్యవసాయ అధికారులు రైతు భరోసా సంబరాలు ఎలా జరుపుతారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా సంబరాలలో రైతులకు సమాచారం ఇవ్వకుంటే, ఎవరి గురించి రైతు సంబరాలు జరుపుతారని వ్యవసాయ అధికారులను అధికారులను ప్రశ్నించారు. రైతులకు సమాచారం ఇవ్వడానికి వ్యవసాయ అధికారులకు సమయం కూడా లేదా అని రైతులు వ్యవసాయ అధికారులను నిలదీశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కోసం రైతు భరోసా సంబరాలు కార్యక్రమం నిర్వహిస్తుంటే, మోకిల వ్యవసాయ అధికారి మాత్రం రైతులు లేకుండానే రైతు భరోసా సంబరాలు నిర్వహిస్తున్నారని, కొద్దిసేపు రైతులు తమ నిరసన వ్యక్తం చేశారు. వ్యవసాయ అధికారులు రైతులకు సమాచారం ఇవ్వకుండా కార్యక్రమాన్ని నిర్వహించడం సమంజసం కాదని, రైతులు శాంతించి, కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలని ఎండిఓ వెంకయ్య గౌడ్ రైతులను కోరారు. వెంటనే మోకిలా వ్యవసాయ అధికారిపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మోకిల రైతులు డిమాండ్ చేశారు.

# మాజీ సర్పంచ్ శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

▶▶ రాష్ట్ర ప్రభుత్వం బకాయి బిల్లులు చెల్లించకపోవడంతో ఆందోళనలో మాజీ సర్పంచ్‌లు

▶▶ బిల్లులు రాక అప్పుల భయంతో జగిత్యాల జిల్లా బిబిరాజు పల్లి మాజీ సర్పంచ్ పురుగులమందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు

▶▶ మాజీ సర్పంచ్ శంకరయ్య కుటుంబానికి ప్రభుత్వం కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి

▶▶ విలేకరుల సమావేశంలో రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మారెడ్డి

కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూన్ 24): గ్రామ పంచాయతీలలో ఎన్నో అభివృద్ధి పనులు చేసి పెండింగ్ బిల్లులు అందక రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సర్పంచులు పడుతున్న బాధలు వర్ణనాతీతం అని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి అన్నారు. ప్రభుత్వం ద్వారా బకాయి బిల్లులు అందక, చేసిన అప్పులు తీరే మార్గం కానరాక మాజీ సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నట్లు ఆయన విచారం వ్యక్తం చేశారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో లక్ష్మీనర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ పెండింగ్ బిల్లుల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వానికి మాజీ సర్పంచ్‌లు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకునే నాథుడు కరువయ్యారని వాపోయారు. జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం బి.బి రాజుపల్లి మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య తన గ్రామంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేసి సుమారు 10 లక్షల రూపాయల వరకు అప్పుల పాలయ్యాడని, పెండింగ్ బిల్లుల విడుదలకు అధికారులు, ప్రభుత్వ పెద్దల చుట్టూ ఎన్ని ప్రదక్షిణలు చేసిన ఫలితం దక్కకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడని లక్ష్మీనర్సింహ్మారెడ్డి వివరించారు. చికిత్స పొందుతూ చివరకు మృత్యువాత పడ్డాడని, గ్రామాలలో సర్పంచులు చేసిన పనులకు మాత్రమే బిల్లులు అడుగుతున్నారని, ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ వ్యాప్తంగా నేటికీ బిల్లులు అందక ఎందరో సర్పంచులు తీవ్ర నిరాశకు గురవుతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అప్పుల బాదతో ఆత్మహత్య చేసుకున్న మాజీ సర్పంచ్ దాసరి శంకరయ్య కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకొని, మృతుడి కుటుంబానికి కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని లక్ష్మీనర్సింహ్మారెడ్డి డిమాండ్ చేశారు.



# రోడ్డు ప్రమాదానికి గురై యువకుడు మృతి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ ( జూన్ 24) : మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన పాలాది శ్రీకాంత్(25), అనే యువకుడు రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. ఈనెల 23న తలకొండపల్లి మండలం మెదక్ పల్లి గ్రామం నుంచి కల్వకుర్తి పట్టణానికి వెళ్లి తిరిగి వస్తున్న సమయంలో యంగంపల్లి గ్రామ సమీపంలో బైక్ పై వస్తూ రోడ్డు పక్కలోని విద్యుత్ స్తంభానికి ఢీకొని కింద పడిపోయాడు. మంగళవారం ఉదయం అతని సెల్ ఫోన్‌కు ఫోన్ చేయగా ఉదయం పొలకు వెళ్లే రైతులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. మంగళవారం నాడు సంఘటన స్థలానికి వెళ్లి చూడగా శ్రీకాంత్ అప్పటికే మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. పాలాది శారద శీను దంపతులకు ఏకైక కుమారుడైన శ్రీకాంత్ మృతి చెందడంతో గ్రామస్తులు కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. శ్రీకాంత్ మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

### ఆర్థిక సహాయం

తలకొండపల్లి మండలం మెదక్ పల్లి గ్రామానికి చెందిన పాలాది శ్రీకాంత్ రోడ్డు ప్రమాదాన్ని గురై మృతి చెందడంతో అతని కుటుంబ సభ్యులను గ్రామ మాజీ సర్పంచ్ ధరణి శివశంకర్ రెడ్డి పరామర్శించి వ్యక్తిగతంగా 3 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ నరేష్ రాజ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దరువుల శంకర్, గ్రామస్తులు ఈశ్వర్, రజనీకాంత్, నవీన్, తదితరులు పాల్గోన్నారు.



# ప్రతి భారత పౌరుడు తల్లి పేరుపై మొక్క నాటాలి

–తల్లికి వందనం కార్యక్రమంలో మొక్కలు నాటిన బీజేపీ నాయకులు



చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 24) : ప్రతి భారత పౌరుడు తల్లి పేరుపై మొక్కలు నాటాలని చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి, యువనాయకులు డా.మల్గారి వైభవ్‌రెడ్డి అన్నారు. తల్లికి వందనం కార్యక్రమంలో భాగంగా మంగళవారం చేవెళ్ల ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని సూచించారు. ప్రతి ఒక్క భారతీయుడు తన తల్లి పేరుపై మొక్క నాటాలనే ఉద్దేశ్యంతో తల్లికి వందనం కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కౌన్సిల్‌మెంబర్ శర్వలింగం, నాయకులు ఆశోక్, మధుసూదన్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, భార్గవ్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, కృష్ణమోహన్, గణేష్, మహేశ్వర్, ప్రకాష్, శంకరచారి, హన్మంత్, యాదయ్య, జయసింహారెడ్డి తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం




శంకరపల్లి మేజర్ న్యూస్ (జూన్ 24) కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల కోసం రైతు భరోసా ఇచ్చినందుకు శంకర్పల్లి స్థానిక చౌరస్తాలో ముఖ్యమంత్రి చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. రైతులు అభివృద్ధి చెందాలంటే వారికి ప్రభుత్వం యొక్క సహాయ సహకారాలు కావాలనే ఉద్దేశంతోనే వారికి కావలసిన భరోసాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కల్పిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఉదయ మోహన్ రెడ్డి, రవీందర్ రెడ్డి, ఎజాస్, ప్రశాంత్, కృష్ణారెడ్డి,సర్తాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పుస్తకాలు ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి :ఎస్ఎఫ్ఐ డిమాండ్




చేవెళ్ల,మేజర్‌న్యూస్(జూన్ 24) : అనుమతులు లేకుండా పుస్తకాలు అమ్ముతున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో పుస్తకాలు అమ్ముతున్న విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ నాయకులు మంగళవారం తనిఖీ చేసి ధర్నా నిర్వహించారు. విద్యాశాఖ అధికారులు పాఠశాలకు వచ్చి పుస్తకాలను సీజ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మార్కెట్‌లలో రూ.50లభించే పుస్తకాలు పాఠశాలలో రూ.100కు అమ్ముతున్నారని మండిపడ్డారు. అధిక ధరలకు పుస్తకాలు అమ్ముతున్న పాఠశాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్కూల్ లోగో, బ్రాండ్ పేరు చెప్పి వ్యవసాయం చేసుకునే విద్యార్థుల తల్లిదండ్రుల అధికంగా ఫీజులు వసూలు చేస్తే విద్యార్థి నాయకులతో కలిసి మరో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల మండల అధ్యక్ష,కార్యదర్శులు ఎండీ సమీర్, మాల చందు, ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ నాయకులు తేజ, చిరంజీవి, ఇర్ఫా, విష్ణు, మునీర్, సాయికుమార్ తదితరులు ఉన్నారు.